## మినీ కథ

# ఈ పాఠం



ఈమధ్య మావూళ్లో, మా వీధిలోనే వున్న ఒక యువకుడు, ఇంటివారి మాట పెడచెవిన పెట్టి, తన కన్నా వయసులో మూడేళ్లు పెద్దదయిన ఒక విధవరాలుని వివాహం చేసుకున్నాడు.

కొన్ని నెలలు వారు ఖుల్లాసాగానే కాలం గడిపేరు. తర్వాత వారిలో అభిప్రాయ బేధాలు ఏర్పడి, ఎక్కువ అయి వాదనలు పోట్లాటలు ఆరంభం అయినాయి. క్రమంగా ప్రతీరోజూ ఇవి తీవ్రంగా అవుతూ వచ్చాయి. ఈ పరిస్థితి, వీధిలోని వారికి చాలా యిబ్బందిగా, చికాకుగా తయారైంది.

మాజీ విధవరాలైన ఆ ముత్తైదువు ఓసారి మాయింటికి వచ్చి, తన గోడు విపులంగా వివరించి, ఏం చెయ్యాలని సలహా అడిగింది. నేను వెంటనే "ఎంతకని రోజూ పోట్లాడుకుంటూ వుంటారు. శుభ్రంగా విడాకులు తీసుకొని విడిపొండి" అని ఒక చక్కని సలహా యిచ్చారు.

ఆ మరునాడు ఆమె భర్త, మావారిని కలసి తన దయనీయ పరిస్థితిని వివరించి, ఏం చెయ్యాలని సలహా అడిగేడు.

ఈయనగారికి అన్నీ చాదస్తమే! అందుకని, తొందర పడవద్దని, ఒక్క రెండు నెలలు కాస్త జాగ్రత్తగా వుండమని, వాదనలలోనికి పోవద్దని ఒక సలహా యిచ్చారు.

అప్పటినుంచి ఏమయిందోగాని, వారింట్లో అంతా ప్రశాంతంగా వుంటూ వచ్చింది. నాకు ఆశ్చర్యం వేసింది!!

ఆ తర్వాత, ఆవిడ నన్ను నిందించింది. సలహానాది సరి అయినది కాదని, మా వారిది సరైన సలహా అని. అంతే కాకుండా, మా యిరుగు పొరుగువారికి చెప్పింది వారి సంసారం విచ్ఛిన్నం చేసే ప్రయత్నం నేనే చేశానని!!

సరే ఒక పాఠం నేను నేర్చుకున్నాను అనుకున్నాను బాధగా.

— గాదె లక్ష్మమ్మ


జుట్టు రాలడం, చుండ్రు అనే సమస్యలు మీ దరిచేర కూడదనుకుంటే?

ప్రతి రోజు **అశ్విని హోమియో హెయిర్ ఆయిల్** వాడండి




- జుట్టు ఒత్తుగా, మృదువుగా, ఆరోగ్యంగా పెరిగేందుకు సహాకరిస్తుంది.
- చిన్న వయస్సులో జుట్టు తెల్లబడటాన్ని అరికడుతుంది.
- మాడు నొప్పిని తగ్గిస్తుంది.
- మెదడును చల్లబరిచేది.
- జిడ్డులేనిది.

స్వచ్ఛమైన కొబ్బరినూనెతో తయారి